# Official Spokesperson's response to media queries on the change in format of Raisina Dialogue 2021

April 05, 2021

---

## రైసీనా చర్చలు 2021 నిర్వహణ విధానంలో మార్పుపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఏప్రిల్ 05, 2021

**రైసీనా చర్చలు 2021 నిర్వహణ విధానంలో మార్పుపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి ఈ విధంగా పేర్కొన్నారు:**

“రైసీనా చర్చలు 2021 నిర్వాహకులు ఈ ఏడాది ఎడిషన్‌ను పూర్తిగా డిజిటల్ కార్యక్రమంగా నిర్వహించాలని నిర్ణయించారు. గతంలో దీన్ని హైబ్రిడ్ కార్యక్రమంగా, అంటే ఆన్‌లైన్ అదే విధంగా వ్యక్తిగతంగా వక్తలు, ప్రతినిధులు పాల్గొనే విధంగా ప్రణాళికను రూపొందించారు.

ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ప్రస్తుత కోవిడ్-19 పరిస్థితుల నేపథ్యంలో విస్తృత జాగ్రత్త చర్యల్లో భాగంగా దీన్ని పూర్తి స్థాయి డిజిటల్ వెర్షన్‌గా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ చర్చల్లో పాల్గొనే వారి భద్రతను దృష్టిలో పెట్టుకొని నిర్వాహకులు పటిష్టమైన బాధ్యతాయుత ధోరణితో వ్యవహరించారనేందుకు ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా నిర్వహించనున్న ఈ పూర్తి స్థాయి డిజిటల్ కార్యక్రమం, ఎలాంటి కోవిడ్-19 రిస్కులూ లేకుండా, ఈ చర్చల్లో పాల్గొనేవారికి ప్రపంచ సమాజం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన అంశాలపై చర్చల్లో పాల్గొనేందుకు అలాగే మాట్లాడేందుకు అవకాశాన్ని కల్పించనుంది.

నిర్వహణ విధానంలో మార్పు ప్రభావం అనేది మా దౌత్యపరమైన కార్యక్రమాలను తగిన విధంగానే ప్రతిబింబిస్తుంది.”

**న్యూఢిల్లీ**
**ఏప్రిల్ 05, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.